# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 363 పేజీలు - 6 శుక్రవారం 22 నవంబర్ 2024


## ఎన్నికల హామీలను విస్మరించిన రేవంత్

● లగచర్ల ఘటనపై సిపిఎం విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ పునరుద్ధరించడమే నా 7వ గ్యారంటీ అని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పాడు. నేడు అధికారం చేపట్టాక మాట మార్చాడని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం తమ్మినేని ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా లగచర్లలో వామపక్ష నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రగతి భవన్ ముందున్న గేట్లు కూల్చి వేశాడు. అదొక్కటి తప్పా ఆయన చేసే పనులన్నీ అప్రజాస్వామ్యకంగానే నడుస్తున్నాయన్నారు. హైడ్రా కూల్చి వేతలు, మూసీ పరీవాహక ప్రాంతం, గ్రూప్ వన్ ఎగ్జామ్, దామగుండం ఇలా ప్రతి పనిని ఏకపక్షంగా చేశారని మండిపడ్డారు. లగుచర్లలో ఫార్మా సిటీ పేరుతో గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయమన్నారు.



## తెలంగాణ పర్యటనకు విచ్చేసిన రాష్ట్రపతికి ఘన స్వాగతం...

**తొలి అక్షరం/హైదరాబాద్,21:** రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క స్వాగతం పలికారు. నగర మేయర్ శ్రీమతి విజయలక్ష్మి గద్వాల, ప్రభుత్వ సలహాదారు (ప్రొటొకాల్) శ్రీ హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ శ్రీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## మూసీ పునరుజ్జీవం నుంచి
# వెనక్కి తగ్గం

● ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం ● హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం ● ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో

వివరాలు 2లో



## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

● సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి ● ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్21:** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి

వివరాలు 2లో

## అదానీతో అనుబంధం
# దేశానికే అవమానం

● అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు ● భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు ● అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం

● రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బేరమెంత? ● మూసీలో అదానీ వాటా ఎంతో చెప్పండి ● తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారు? ● తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి ● అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలి ● తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు ● అందులో మీ భడే భాయ్ వాటా ఎంత ? ● మీ అదానీ భాయ్ వాటా ఎంత? ● మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు ● పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలేవి? ● విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. ● మహిళలను కోటీశ్వరులను చేస్తాడట ● వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు ● సీఎం రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.

వివరాలు 2లో



## ఆడబిడ్డకో న్యాయం.. ఆదానీకో న్యాయమా..?

● మోడీని విమర్శిస్తూ...

ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

అనుమతించిన రాష్ట్ర హైకోర్టు



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్

వివరాలు 2లో

## ఇది మీ ప్రభుత్వం..

● కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

● గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు.

వివరాలు 2లో



## 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

- అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు







## నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

● కౌంటర్ దాఖలు చేసిన మంత్రి కొండా సురేఖ

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు.తన అవినీతి ద్వారా దేశ ఆస్తుల న్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

## ఇది మీ ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే TGPSC% ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. BRS కుటిల ప్రయత్నా లను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నా మన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 ITIలను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్‌గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

## లగచర్ల ఘటనలో పోలీసులు కోర్టు ధిక్కరణ

- హైకోర్టులో పిటిషన్ వేసిన పట్నం నరేందర్ రెడ్డి భార్య




**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు. ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించే అవకాశం కనిపిస్తోంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో నరేందర్ రెడ్డి ఉన్నారు.

## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోస మే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోం దని, ఈ మూ సీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావో ద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అదానీతో అనుబంధం దేశానికే అవమానం

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

- అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** సంచలన వ్యాఖ్యలు, ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలిచే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబ్రీ మసీద్ తీర్పుతో ముస్లిం ప్రార్థన మందిరాలు కొందరికి లక్ష్యంగా మారాయంటూ ఆయన ధ్వజమెత్తారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు..ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారంపై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తరప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు.ఈ విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి



ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు. బాబ్రీ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అవతలి వారి వాదన కూడా వినకుండానే కోర్టు ఆదేశాలిచ్చిన గంటలోపే బాబ్రీ తాళాలు తెరిచారంటూ' అసదుద్దీన్ రాసుకొచ్చారు. ఇంతటి వేగాన్ని సాధారణ కేసుల్లో ఎందుకు చూపించరంటూ అసదుద్దీ ప్రశ్నించారు. కోర్టులు ఇలా ఆదేశాలను ఇస్తూ పోతుంటే ప్రార్థనా స్థలాల చట్టం కేవలం చిత్తు కాగితంతో సమానమవుతుంది. ఇలాంటి వ్యాజ్యాలను వెంటనే కోర్టులకు చేరకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అసదుద్దీన్ గుర్తు చేశారు. వందల ఏళ్ల నుంచి ప్రార్థనల కోసం ఉపయోగిస్తున్న మసీదులపై.. మతపరమైన ప్రేరేతి వ్యాజ్యాలు వేస్తున్నారన్నారు. న్యాయస్థానాలు వీటిని మొదట్లోనే తుంచి వేయాలని అసదుద్దీన్ డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే.. షాహీ జామా మసీదును సర్వే చేయాలని మంగళవారం కోర్టు ఆదేశించింది. 1526లో అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించారని మహంత్ దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. మసీదును నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారా లేదా అని తెలుసుకోవడానికి మసీదు స్థలంలో ప్రాథమిక సర్వే నిర్వహించాలని కమిషనర్‌గా నియమించిన రమేష్ చంద్ రాఘవ్‌ను సివిల్ జడ్జి ఆదిత్య సింగ్ ఆదేశించారు. నవంబర్ 29వ తేదీలోగా సర్వే నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

# పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

- పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి
- లంచాలకు మరిగితే అంతే సంగతులు
- ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి
- పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంటిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమిలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్‌ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీపీఎన్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది. కానిస్టేబుల్స్‌లో గ్రాడ్యుయేషన్ 5470 , పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 చదివిన వారు ఉన్నారు. ఇందులో టెక్నికల్1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. నేడు పాసింగ్ ఔట్ పరేడ్ తరువాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ పాల్గొననున్నారు.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

- కౌంటర్ దాఖలుచేసిన మంత్రి కొండా సురేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్21 :** సినీనటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై నాగార్జున దావా వేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌంటర్‌ను కొండా సురేఖ తరఫు న్యాయవాది గురుప్రీత్ సింగ్ దాఖలు చేశారు. నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇప్పటికే నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. వాదనల సందర్భంగా నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునపై కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఆ తర్వాత 'ఎక్స్'లో క్షమాపణ కోరుతూ పోస్ట్ పెట్టారన్నారు. ఎక్స్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టిన పోస్టును ఆయన కోర్టు ముందు చదివి వినిపించారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అశోక్‌రెడ్డి అన్నారు. కచ్చితంగా కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల నాగార్జున కుటుంబం మానసికంగా ఎంతో కుంగిపోయిందని చెప్పారు. తాజాగా ఈ పిటిషన్ కి మంత్రి కొండా సురేఖ కౌంటర్ వేసింది. కౌంటర్ ఇస్తూ కొండా మంత్రి సురేఖ నాంపల్లి స్పెషల్ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీంతో ఈరోజు కోర్టు ఆమె లాయర్ గురుమీత్ సింగ్ వాదనలు విననున్నారు. నాగార్జున, నాగ చైతన్య మాట్లాడి సమంతను కేటీఆర్ దగ్గరికి వెళ్లాలని ఒత్తిడి చేశారు. కేటీఆర్ దగ్గరికి వెళ్ళడానికి సమంత ఒప్పుకోలేదు. కేటీఆర్ దగ్గరకి వెళ్ళకపోతే మా ఇంట్లో ఉంటే ఉండు.. లేకపోతే వెళ్ళిపో అన్నారు. అది భరించలేకనే సమంత విడాకులు తీసుకుంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.



# విద్యార్థి దశ నుండే పిల్లలు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

• ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి , ఎస్సై ఉపేందర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 21:** విద్యార్థి దశనుండే పిల్లలు శాస్త్రీయంగా ఆలోచిస్తూ తార్కిక మరియు వివేచన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యులు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి స్థానిక తొర్రూర్ ఎస్సై ఉపేందర్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక తొర్రుర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను స్థానిక జెడ్పిహెచ్ఎస్ తొర్రూర్ హైస్కూల్ లో నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల నుండి 19 టీంలు పాల్గొన్నాయిఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్షులు తాళ్లపెల్లి రమేష్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య సమన్వయంతో జరిగిన ప్రశ్నాపత్రాల ఆవిష్కరణలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య స్థానిక ప్రధానోపాధ్యాయులు జల్లా లక్ష్మీనారాయణ మరియు విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానోత్సవం లో డాక్టర్ రాజేందర్ రెడ్డి ఎస్సై ఉపేందర్ ముఖ్యఅతిదులు గా పాల్గొని బహుమతులు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా డాక్టర్ ఎస్సై మాట్లాడుతూ. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని ప్రతి ఒక్కరు కూడా చెకుముకి రాయి లాగా తారాజువ్వలను వెదజల్లుతూ చీకటిని తొలగించుకుని అనగా అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం వైపు అడుగులు వేయాలని అందుకు అక్షరమే సరైన ఆయుధమని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ వారు చదువుకున్న పాఠశాలకు అత్యధిక వెళ్ళగలిగినప్పుడు జీవితంలో సక్సెస్ అయినట్లుగా భావించాలని పిల్లలను బాగా మోటివేషన్ చేశారు.మెమెంటో లను జెవివి మాజీ మండల అధ్యక్షులు కీ.శే.కొల్లవజ్జుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం వారి తండ్రి రాధాకృష్ణమూర్తి అందచేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ నివాళి అర్పించి,వారి సేవలను గుర్తు చేసుకున్నారు.ప్రభుత్వ విభాగంలో తెలుగు మీడియంలో ప్రథమ స్థానం లో కేజీబీవీ విద్యార్థులు ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కంఠాయపాలెం విద్యార్థులు ద్వితీయ స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ తొర్రూరు విద్యార్థులు రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానంలో టీఎస్ ఎంఎస్ మోడల్ స్కూల్ గుర్తు విద్యార్థులు ద్వితీయ స్థానంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానంలో వికాస్ హై స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఇందులో ప్రథమ స్థానంలో గెలుపొందినటు వంటి టీమ్ లు ఈనెల 28న న జిల్లా స్థాయిలో మహబూబాబాద్ లో జరిగే చెకుముకి పోటీలలో పాల్గొనాలని అన్నారు.ఈ సంద ర్భంగా విజేతలకు డాక్టర్ మరియు ఎస్సై చేతుల మీదుగా మెమొంటోమరియు ప్రశంస పత్రాలనువారితో పాటుగా పాల్గొన్న విద్యార్థులందరికీ కూడా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను జే వి వి పక్షాన మెమొంటోలతో సత్కరించారుఉదయము స్థానిక మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య చేతుల మీదుగా ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చయ్య మాట్లాడుతూ.. సైన్స్ లేనిది ఈ సమాజం లేదని దేనిని గుడ్డిగా నమ్మరాదని ప్రతి విషయాన్ని తార్కికంగా ఆలోచించి సమాధానం కనుక్కోవాలని ప్రతి విద్యార్థి ఈ దశ నుండే వివేచన విచక్షణను పెంపొందించుకోవాలని అన్నారు.పాఠశాల ,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి. కార్యక్రమ సమన్వయకర్త. జె వి వి జిల్లా ఉపాధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య,జెవి వి జిల్లా ఉపాధ్యక్షులు కొండం వసుందర్ , చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, కోశాధికారి ఎద్దు వెంకన్న, జెవివి బాధ్యులు జ్యోతి, రేణుకా దేవి, లింగమూర్తి బ్రహ్మానందరెడ్డి కొండం జనార్ధన్ , ప్రేమలత, చంద్రమౌళి తో పాటుగా వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలి



**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 21:** ముదిరాజులను (బి సి డి) నుండి (బీసీఏ) గా మార్చాలని ముదిరాజుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ సుప్రీంకోర్టు పరిష్కరించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజుల నివేదికను తెలంగాణ బిసి కమిషన్ సుప్రీంకోర్టుకు వెంటనే పంపాలన్నారు. ముదిరాజ్ మత్స్యకారుల మీద దాడులకి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని, ప్రత్యేకమైన జీవో తీసుకురావాలని కోరారు. చెరువు విస్తీర్ణంతో సంబంధం లేకుండా 18 సం.లు నిండిన ప్రతి మత్స్యకారుడికి సభ్యత్వం కల్పించాలని కోరారు. తెలంగాణలో ఎక్కువ శాతం జనాభా కలిగిన ఉన్నా ముదిరాజులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి అవకాశాలు కల్పించాలన్నారు. మత్స్య సహకార సంఘం గ్రామాలలో గతంలో మాదిరిగా అవినీతి జరగకుండా ఉండాలంటే మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షులుగా యువత పోటీ చేయాలని వారికి ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

• జెండా ఆవిష్కరణ చేసిన ముదిరాజ్ సంఘ నాయకులు



**తొలి అక్షరం/పెద్దవంగర నవంబర్ 21:** మండలంలోని వడ్డే కొత్తపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వద్ది శ్రీనివాస్ ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు భాష బోయిన యాకయ్య ముదిరాజ్, ఒద్ది రామ్మూర్తి ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. సంఘ నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘానికి గుర్తింపు తెచ్చినటువంటి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు గ్రామ ప్రజలు కూడా మాకు సహకారాలు అందించినందుకు వారిని ఎప్పుడు మర్చిపోలేనివి అని మాట్లాడారు. ముదిరాజ్ సంఘ సభ్యులు, వద్ది వెంకటయ్య దుండి బిక్షం దుండి ఉప్పలయ్య,దుండి వెంకన్న, వద్ది వెంకటయ్య గార్లు పాల్గొన్నారు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకన్న, దంతాలపల్లి రవి,దంతాలపల్లి సోనర్సయ్య,పల్లపు సంపత్ కుమార్, గ్రామ మాజీ వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్ధన్, యాదవ సంఘం నాయకులు కేశబోయిన లింగయ్య. కేశ బోయిన బక్కులు, బొల్లు కొమురయ్య,కొమ్మనబోయిన వెంకన్న,పద్మశాలి సంఘం నాయకులు గుండు శ్రీనివాస్,ఈ. .హరీష్ వేముల జగదీష్, వేముల లక్ష్మి,రజక సంఘం నాయకులు చట్టు వెంకటేశం వరిపల్లి రాములు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ బుధరపు శ్రీనివాస్



**తొలి అక్షరం/పెద్దవంగర నవంబర్ 21:** పెద్దవంగర మండలం లోని చిట్యాల గ్రామ ప్రాథమిక పాఠశాల తనిఖీ లొ భాగముగా చిట్యాలను సందర్శించడం జరిగినది.విద్యార్థుల ప్రతిభను పరీక్షించడం జరిగినది. అలాగే 5వ తరగతి మాదిరి పాఠ్య బోదనను పరిశీలించినారు ఇంకామెరుగైన బోధన, పాఠ్య ఉపకరణాలను వాడలన్నారు.ఉపాధ్యాయులకు సహాలు , సూచనలు చేసినారు.ఎన్ ఎ ఎస్ పరీక్షలపై పరీక్ష పాత్రలను పరిశీలించినారు. ఎం డి ఎం పనితీరును ,పరిసరాలను పరిశు భ్రంగా ఉన్నాయని.సంతృప్తినివ్యక్తపరిచినారు .ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య ఉపాద్యాయులు నరేష్ విద్యాసాగర్.హరిసింగ్.విజయ. లలిత.మరియు సి ఆర్ పి రంగయ్య పాల్గొన్నారు.



## మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

• ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకరబోయిన యాకయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 21:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా తొర్రూర్ మున్సిపాలిటీ లో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకరబోయిన యాకయ్య అధ్యక్షతన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా చెరువులను నమ్ముకుంటూ జీవనాన్ని సాగిస్తున్న మత్స్యకారులను ప్రభుత్వం విస్మరించిందని, ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని, మత్స్యకారులను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చి మత్స్యకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల పాటు ఈ కులవృత్తిలో జీవనం కొనసాగిస్తున్న మాకు గత ప్రభుత్వంలో 100% చాప పిల్లలను సబ్సిడీలు రూపంలో వదలడం జరిగింది. ఈ ప్రభుత్వంలో 50 % కూడా చాప పిల్లలను సబ్సిడీ రూపంలో వదలకపోవడానికి గల కారణం ఏంటో ఈ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ వృత్తిని నమ్ముకొని కష్టా, నష్టాలను అనుభవిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం ఒక దారి చూపాలని. ముదిరాజ్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకరబోయిన యాకయ్య, ఉపాధ్యక్షులు గంధం చంద్రమూర్తి, కార్యదర్శి అలువాలరాము, డైరెక్టర్లు రెడ్డబోయిన రవి బాషబోయిన యాకయ్య, బాద ఉప్పలయ్య, శంకరబోయిన ఉప్పలయ్య, రెడ్డబోయిన మహేష్, కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవం వేడుకలు



**తొలి అక్షరం/గణపురం నవంబర్ 21:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా”బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డైరెక్టర్ చాడ కృష్ణస్వామి ముదిరాజ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం పెద్దపీట వెయ్యాలని వారి సంక్షేమానికి ప్రత్యేక కృషి అందించాలని అన్నారు. ప్రభుత్వం పీఎంఎంఎస్ వై చిన్న అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని అన్నారు. బిసి డి నుండి బీసీలు కి ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రకటించారు కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన మార్చడం లేదని త్వరగా మార్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ లు కట్ల మల్లయ్య,ఈడ బోయిన వెంకన్న,మత్స్యశాఖ కార్యదర్శి గణపతి,డైరెక్టర్ గుళ్ళ రాజకుమార్,నాయకులు పల్లెబోయిన చిన్న రాజయ్య,మామిడి చిరంజీవి, పరుషవెని రాజయ్య,దామ చేరాలు,అల్లం రవీందర్,బోళ్ల సదానందం,మండల యూత్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్,పల్లెబోయిన రవీందర్,మద్దెల అశోక్,బోళ్ల బాలకృష్ణ,ఆకుల శ్రీను,తేలు రామచందర్,మాల వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు

• కుల సొసైటీ అధ్యక్షులు సభ్యులు కుల పెద్దల ఆధ్వర్యంలో వేడుకలు



**తొలి అక్షరం/మరిపెడ,నవంబర్21:** మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో గురువారం జాతీయ మత్స్యకార ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర నేతల ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గుండెపుడి గ్రామంలో సొసైటీ అధ్యక్షులు ఓర వీరన్న చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముదిరాజ్ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సురబోయిన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఇలా మత్స్యకారుల ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందనీ అన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.కానీ కార్పొరేషన్ లో విడుదల చేసిన నిధులు తమ జనాభా ని దృష్టిలో పెట్టుకొని మరొక సారి పెద్ద మనసు చేసుకొని ఆలోచించి 100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చాలనీ ప్రభుత్వాన్ని కోరారు. జనాభా ప్రతిపాదికన కులగణలలో భాగంగా రాజకీయంలో వెనుకబడిపోయిన ముదిరాజులకి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని రంగాల్లో సర్పంచ్ నుంచి ఎమ్మెల్సీ వరకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం చేసినట్టుగా నాసిరకం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కాకుండా గ్రామాల్లో సొసైటీ అయిన చెరువులకు నేరుగా నిధులు విడుదల చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో సూరబోయిన ఉప్పలయ్య,ఓర వీరన్న,సూరబోయిన వెంకన్న,ఓర ఉప్పలయ్య,ఓరా బాబు,ఓర నారాయణ,సూరబోయిన పాపయ్య, సురబోయిన సాలయ్య,సురబోయిన వీరన్న, యువకులు సాగాల ఇమ్మానియేల్,సాగాల యాకేష్, సురబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో మహాయజ్ఞం

**తొలిఅక్షరం/ఘనపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలంలోని గుడివాడ కాలనిలో గాయత్రి ఆశ్రమం స్థాపించి అందులో అఖండ జ్యోతి వెలిగించి నేటికీ నాలుగు సంవత్సరాలు నిర్విరామంగా వెలుగుతున్నది.గురువారం రోజు నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా గుడివాడలోగాయత్రి ఆశ్రమంలో నవకుండి గాయత్రి మహా యజ్ఞం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యజ్ఞ కార్యనిర్వాహకులుగా గాయత్రి పరివార్ సదానందం యుగశిల్పి ప్రజ్ఞాపుత్రులు ఆచార్య రమేష్ మరియు గాయకులు బాల కొమురెల్లి పాల్గొన్నారు.కార్యక్రమ పర్యవేక్షణలో ఘనపురం నివాసి బండారి రాజయ్య దీనిని ప్రతీ సంవత్సరం ఆనవాయితీగా కార్తీక మాసంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దంపతులు పూర్ణాహుతులు సమర్పించారు.ఈ హోమ కార్యక్రమం అనంతరం గాయత్రి పరివాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి,ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ఆశీర్వచనాలు అందించారు కార్యక్రమ అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో కూడా ప్రజలు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యజ్ఞ పర్యవేక్షకులు బండారి రాజయ్య మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో ఈ యజ్ఞం నిర్వహిస్థాము అని తెలియచేసారు.అలాగే అఖండ జ్యోతి దర్శనం ప్రతీ రోజు వుంటుంది.అని తెలియచేసారు.అఖండ జ్యోతి కోసం దాతలు స్వచ్ఛమైన ఆవు నెయ్యినీ భక్తితో సమర్పించవచ్చు. వచ్చే సంవత్సరం ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో భక్తులు ఇంకా అధికంగా పాల్గొని గాయత్రి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు అని అన్నారు.



# గిరిజన వ్యతిరేకిగా మారిన సీఎం రేవంత్ రెడ్డి




**తొలి అక్షరం/పెద్దవంగర నవంబర్ 21:** పెద్దవంగర మండల కేంద్రం లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన మహా ధర్నా కార్యక్రమం తలపేటగా ధర్నా అనుమతి ఇవ్వకుండా పోలీసులతో కలిసి పోలీసు రాజ్యం నడిపిస్తున్నారు అని అన్నారు.కొడంగల్ నియోజకవర్గంలో లగచర్లలో గిరిజన రైతులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించకుండా వారిని జైల్లో పెట్టి పోలీసులతో కోటించి రేవంత్ రెడ్డి పైచచిక ఆనందం పొందుతున్నాడు అని అన్నాడు.లగచర్ల గిరిజన మేలు చేసేనతవారు మా గిరిజనుల పోరాటం ఆగదు అని అన్నారు.గిరిజన ఓటర్ల ప్రజలతో గెలిచి ఎప్పుడు పంగనామాలు పెడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో గద్దన్నెకి ఎ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలుచేయకుండా విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గిసేటు అన్నారు ప్రజలు ఇచ్చిన సిఎం పదవి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం తప్ప ప్రజలకు మేలు చేసే ఆలోచనలు చేయడం లేదు అని అన్నారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి.దయాకర్ రావును తిట్టడం తప్ప ఈ నియోజకవర్గానికి ఎన్ని పనులు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు ఈ రోజు రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కకా రైతుబంధు ఇవ్వక రుణమాఫీ కాకా రైతులు ఎంతో ఇబ్బందిపడుతున్నారని అన్నారు.పేద మహిళలు 2500 రూపాయలు సంవత్సరానికి 12000 ఏమైనవని నిలదీశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వి.రామచంద్రయ్య శర్మ.మండల పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీరాం.సంజయ్.మండల యూత్ నాయకులు పాకనాటి.సునీల్ రెడ్డి.మండల నాయకులు దుంపల.సమ్మయ్య. పసులేటి.వెంకటరామయ్య.మాజీ సర్పంచ్ లు ధరవత్.భీమా నాయక్. నునవత్.బాలు నాయక్.జటోతు.హేమాని. మాజీ ఎంపీటీసీ జటోతు.వెంకన్న.గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు శ్రీను.జటోతు దాస్రు నాయక్.కుకట్ల వీరన్న. రెడ్డబోయిన గంగాధర్. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక.భిక్షపతి. గిరిజన యూత్ నాయకులు జటోతువెంకటేష్.జటోతు శంకర్. నవీన్. శంకర్.నరసింహా.మాజీ ఉపసర్పంచ్ రవి.రవి.బొజ్యా నాయక్.సీతారాం పాల్గొన్నారు.

# దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం



**తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 21:** గురువారం రోజు మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో థియేటర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులను పరిశీలించి, ఆన్లైన్లో అప్డేట్ చేసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు కావలసిన ఆరోగ్య సేవలు అందించాలని, ట్యాగ్ ఫెసిలిటీసులకు పంపించాలని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న స్త్రీ వైద్య నిపుణురాలు చే పరీక్ష చేయించుకోవాలని, అవసరమైతే స్కానింగ్ కూడా తీయబడునని, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా మందుల స్టోర్ రూమ్ను, వార్డ్స్ ని, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చైతన్య, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, మరియు వైద్య సిబ్బంది సూపర్వైజర్ సుజాత, ఫార్మసిస్ట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయి విజేతలు వీరే

**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలలో మూడు జట్లు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి అర్హత సాధించినట్లు పోటీల కన్వీనర్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, పాక శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఆశ్రమ పాఠశాలల విభాగంలో మూడు జట్లు ఎంపికయ్యాయన్నారు. ప్రైవేటు పాఠశాలల విభాగము నుండి గౌతమీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎండి తస్వీర్, టి అభినవ్, డి విరించి రామన్ , ఆశ్రమ పాఠశాలల విభాగంలో టీ ఎస్ ఆర్ ఎస్ జె సి విద్యార్థిని లుఎన్ అక్షిత, ఏ లక్ష్మీ ప్రణతి, ఆర్ హర్షిత , జెడ్పి పాఠశాలల విభాగంలో జెడ్పిహెచ్ఎస్ సూరిపల్లి విద్యార్థులుటీ చరణ్, కె అంజు శ్రీ, కె నిశాంత్ లో ఎంపికయ్యారన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలను బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమి హై స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి దయాకర్ ఐలయ్య, భవాని,బాబు యాకయ్య, రమేష్,విజయ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి: యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్





**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 21:** మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగి మహిళా శక్తిని నిరూపించాలని దంతాలపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్ అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులతో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న మహిళా శక్తి సంక్షేమ పథకాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, శ్రీనిధి, సిఐఎఫ్, ఎంటర్ప్రైజెస్, మహిళాభివృద్ధి సంక్షేమ పథకాకు, రైతులకు పొందుతున్న రుణాలు, బ్యాంకు ఇన్సూరెన్స్, అంశాలపై గురువారం మహిళలకు, రైతులకు, అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సంఘాల సభ్యులు నెలవారి క్రమం తప్పని సమావేశాలు నిర్వహించి, పొదుపు చేస్తూ బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ఆయా రుణాల ద్వారా జీవనోపాదులను పెంపొందించుకోవాలని మహిళలకు సూచించడం జరిగిందన్నారు. బ్యాంకులో ఉన్న అటల్ పెన్షన్ యోజన, ఆయా ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కుందన్ కుమార్ సింగ్, అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ రామేశ్వర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ గుర్రాల రమణమ్మ, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు చిల్ల నిరంజన్, విరగని మల్లేష్, మద్దిరాల రమేష్, పులుసు చంద్రకళ, తండ స్వప్న, చంద్రమౌళి, రామకృష్ణ, మహిళలు రైతులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ రిలీజ్ ఫండ్

- కాంగ్రెస్ నాయకుడు విజయ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 21:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఉమ్మడి వీరారం బాల్య తండ గ్రామపంచాయతీ కార్యాలయం లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ మరియు మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి ఆదేశాలనుసారంగా ఈరోజు ఉమ్మడి వీరారం బాల్య తండ గ్రామపంచాయతీ నందు సిఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా,పంటల భీమా పథకాలకు రైతన్నలు అందుకుంటున్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వీరారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్, బుర్ర నవీన్, మహేష్ నాయక్, భావసింగ్ నాయక్,సోమ నాయక్,సురేష్ నాయక్,నరేష్, గోపి, శ్రీను, వారితో పాటు సీనియర్ నాయకులు బాణోతు హరిసింగ్, జిట్టి రామన్న, రామచంద్రు, కెలోత్ వేంకన్న, పీరయ్యా, సిరి నాయక్, శంకర్ తదిరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడు అరెస్ట్



**తొలి అక్షరం/గణపురం నవంబర్ 21:** గణపురం మండలంలో జలసాలకు అలవాటు పడి వర్షా దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తువుని ఘనపురం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. గణపురం కేంద్రంలోని నాగ వీధిలోని పైల్వాన్ కుటుంబాల 6 ఇళ్లలో రాత్రులు తాళాలు పగుల గొట్టి దొంగతనాలు జరిగిన విషయం విడుదల. దీంతో భూపాలపల్లి డిఎస్పి భూపాలపల్లి సంపత్ రావు సూచనలతో చిట్యాల సిఐ మల్లేశ్, గణపురం ఎస్ఐ అశోక్ తమ సిబ్బందితో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి నిందితుల కోసం వెతుకుతుండగా గురువారం మధ్యాహ్నము 1:30 గంటలకు ఘనపూర్ మార్కెట్ ఏరియాలో నమ్మదగిన సమాచారం మేరకు ఒక మైనర్ బాలున్ని పట్టుకుని విచారించగ, తన తండ్రి సౌదీకి వెళ్ళి, తల్లి వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ బోల్ల వ్యాపారం చేస్తుండగా తాను ఒక్కడే ఇంటి వద్ద ఉంటు ఆన్ లైన్ లో బెట్టింగ్, పేకాట, కోడిపంధాలు ఆడుతూ అప్పుడప్పుడు మధ్యం తాగుతూ జల్సాలు చేసే వాడని, ఖర్చుల కోసం డబ్బులు లేక తమ వీదిలో ఫైల్ మాండ్ల వారు వ్యాపారం కోసం ఇతర ప్రాంతాలకు వెల్లుచు ఇండ్లకు తాళలు వేసిపోతారు. అట్టి ఇండ్లను ఎంచుకుని వాటిలో దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశం తో గత 20 రోజుల క్రితం ఎస్ కే చోటమియా అతని కొడుకులు ఎస్ కె జానీ, ఎస్ కె మొయినొద్దీన్ ఇండ్లల్లో చొరబడే వెండి, బంగారు ఆభరణాలు దొంగిలించి గత వారం రోజుల క్రితం ఎస్ కే సలీం , ఎస్ కె . చంద్ పాషా, కనుకుంట్ల శైలజ, కనుకుంట్ల నరేశ్ ఇండ్లలో దొంగతనాలు చేసి తన మీద ఎటువంటి అనుమానం రాకుండా తన ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్టుగా తన ఇంటి తలుపులు బీరువాలు పగలగొట్టి గ్రామస్తులను నమ్మించినారాణి తెలిపారు అన్నారు.ఇట్టి నిందితుని నుండి రూ. 5 వేల నగదు, 25 తులాల వెండి ఆభరణాలు రికవరీ చేయడం జరిగిందని, ఘనపూర్ లో వరుస దొంగతనాలను చేస్తున్న మైనర్ బాలున్ని పట్టుకున్న చిట్యాల సిఐ మల్లేశ్, ఘనపూర్ ఎస్సై అశోక్ ను పోలీస్ స్టేషన్ సిబ్బందిని, సిసిఎస్ సిబ్బందిని భూపాల్ పల్లి ఎస్.పి కిరణ్ కారే అభినందించారు.

# ఐకిపీ సెంటర్ ప్రారంభించిన నాయిని రంజిత్ రెడ్డి, ఏఈఓ మద్ది వెంకటరెడ్డి



**తొలి అక్షరం/కురవి నవంబర్21:** మాదాపురంలోని ఐకెపి సెంటర్ ప్రారంభించారు నాయిని రంజిత్ రెడ్డి మద్ది వెంక రెడ్డి జక్కుల వెంక రెడ్డి ముత్యాల వెంకన్న ఏఈఓ పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడైన బంటు అంజయ్య నూకల రాజేందర్ నూకల వీరన్న బంటు సురేష్ బంటు జగన్ నక్క మల్లయ్య మల్యాల గ్రామం సర్పంచ్ ఆవుల వెంకన్న పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ దరఖాస్తులు భారీగా తిరస్కరణకు గురయ్యాయి

- 23,278 మాత్రమే అనుమతించబడ్డాయి



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 21:** వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ దరఖాస్తులు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. తిరస్కరించబడిన 5000 పైచిలుకు ఓట్లు వెంటనే ఉపాధ్యాయ అధ్యాపకులు జాబితాను పరిశీలించి తిరిగి అప్లై చేసుకోవాలి. లేని పక్షంలో ఓటు కోల్పోయే ప్రమాదం ఉంది.వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఓటు హక్కు పై సమర్పించిన పత్రాలలో కౌంటర్ సంతకాలు లేకపోవడం హెచ్ ఓ డి లో సంతకాలు లేకపోవడం, అసంపూర్తిగా నింపడంతో వేల సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి.ఇట్టి పట్టభద్రుల ఎమ్మెల్సీ 2025 మార్చ్ లో ఉన్నందువలన ఉపాధ్యాయ అధ్యాపకుల ఓటర్ నమోదుకై నవంబర్ ఆరో తారీకు వరకు ఎలక్షన్ కమిషన్ గడువు ఇవ్వడం జరిగింది.ఈ గడువు లోపు 28,658 మంది ఉపాధ్యాయ అధ్యాపకులు వారి యొక్క ఓటు నమోదు చేసుకోవడం జరిగింది. ఇట్టి నమోదులో కొన్ని పొరపాట్లు దోర్లడంతో 5,380 అప్లికేషన్లను తిరస్కారానికి గురయ్యాయి. కేవలం 23278 ఓట్లు మాత్రమే ఆమోదించబడ్డాయి. ఇట్టి అప్లికేషన్లు మరియు నూతన అప్లికేషన్లకు ఈనెల 23 నుండి మరో అవకాశం కల్పించనున్నట్లుగా ఎలక్షన్ కమిషన్ తెలియజేయడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే అప్లై చేసి రిజెక్ట్ కాబడిన వారు వారి జాబుతాను చెక్ చేసుకుని తిరిగి సబ్మిట్ చేయాల్సిందిగా ఆరో తారీకు వరకు ఎన్రోల్మెంట్ చేసుకోలేకపోయిన వారు కూడా వారికి సంబంధించిన సర్వీస్ సర్టిఫికెట్స్, ఆధార్ నెంబర్ ఎలక్షన్ కార్డు ఈపిక్ నెంబర్ ని ముందుగానే తీసుకుంటే తదుపరి సమయంలో అప్లై చేసుకోవడం సులభం అవుతుంది. హక్కుల సాధనే ధ్యేయంగా ఈ ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నటువంటి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో ప్రతి ఒక్క ఉపాధ్యాయ అధ్యాపకులు స్వచ్ఛందంగా వారి వారి ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము, ఉపాధ్యాయ హక్కుల సాధనకు మన భవిష్యత్తు భద్రతకై ఓటే వజ్రాయుధం కాబట్టి ప్రతి ఒక్కరూ తమ తమ ఓటును ఎన్రోల్ చేసుకోవాల్సిందిగా ప్రార్థిస్తున్నాము – కొలిపాక వెంకటస్వామి, ఎక్స్ అసోసియేట్ ప్రొఫెసర్, సీపీస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి.

# మరిపెడలో ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు

**● బీసీ గణన వివరాలు బయటపెట్టాలి ● ముదిరాజ్‌లను బీసీ డి నుంచి ఏలోకి మార్చాలి ● ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పదేళ్లలో విశేష అభ్యున్నతి ● తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్యు ఉపేందర్**




**తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 21:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మత్స్యకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్యు ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీ జనాభాలో ముదిరాజులు అత్యధికంగా 13శాతం ఉన్నారని, అటువంటి ముదిరాజులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని అని డిమాండ్ చేశారు గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మరిపెడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానకి ఆయన హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లలో శాసనమండలి చైర్మెన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాల నుంచి మత్స్యకార్మికులకు సుమారు 1000కోట్ల వరకు లబ్ధి చేకూరిందని, గ్రామాల్లోని సొసైటీల్లో సభ్యులకు మోపెడ్ లు, ట్రాలీలు, ఉచిత చేప పిల్లలు అందేలా ముదిరాజ్ మహాసభ కృషి చేసిందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మత్స్యకారులకు చెరువుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ గణన అనంతరం ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించాలని, బీసీ గణన వివరాలు బయటపెట్టాలన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులకు బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హాయాంలో జీవో ఇచ్చినా, మిగత కారణాలతో అది నిలిచిపోందన్నారు. తిరిగి ఇప్పుడు చేస్తున్న కులగణన అనంతరం బీసీ కమిషన్ ద్వారా సమాచారాన్ని సేకరించి, ముదిరాజుల స్థితి గతులను పరిశీలించి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ముదిరాజులు అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరిపెడ 12వార్డు కౌన్సిలర్ బయ్యు బిక్షం, సొసైటీ డైరెక్టర్లు సూరబోయిన మల్లయ్య, కొండ ఉప్పలయ్య, చిదుముల వెంకన్న, కర్నె ఉప్పలయ్య, కొండ చిన్న ఉప్పలయ్య, సుంకరి రవి, సుంకరి శ్రీను, తమ్మనబోయిన లక్ష్మయ్య, సొసైటీ సభ్యులు బయ్యు పెద్ద బిక్షం, సుంకరి ఉప్పలయ్య, బొజ్జ నర్సింహా, వెంకన్న, రమేష్, సుంకరి అశోక్, యాకుబ్, కర్ణాకర్, నక్కా మల్లేష్, బిక్షం, మహేష్, లింగయ్య, శ్రీను, మల్లయ్య, యల్లయ్య, సుంకరి కార్తిక్, వెంకటేష్, మత్స్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లల స్వీయ ప్రతిభ వ్యక్తీకరణ







**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 21:** జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల నరసింహులపేట యందు జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అధ్యక్షతన చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్.నాగరాజు మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లలలో సృజ నాత్మకత , పోటీ వాతావరణం నెలకుంటుందని మరియు నేటి పిల్లలే రేపటి భావిభారత పౌరులుగా ఎదుగుతారని , చదువు మన భవిష్యత్తును నిర్ణయించుతోందని తెలియజేయడంది. ముఖ్య అతిథిగా పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణ చందర్ పాల్గొనీ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను పారద్రోలడంలో మరియు పిల్లలలో సైంటిఫిక్ టెంపర్ అభివృద్ధి చేయడంలో ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. తదనంతరం మండల ప్రథమ ,ద్వితీయ స్థానాలు గా మోడల్ పాఠశాల , జడ్పీహెచ్ఎస్ నర్సింహులపేట పాఠశాలల పిల్లలు ఎన్నికయ్యారు. వారికి మెమోంటోలు , సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి జ్ఞాపికలు , స్నాక్స్ లకు ఆర్థిక సహాయం అందించిన జెవివి అధ్యక్షులు తాళ్ళ మహిపాల్ రెడ్డికి శాలువా మెమోంటో తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి భూక్యా నాగేష్ నాయక్ పి ఆర్ టి యు సంఘ ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ , జె వి వి ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి , నరేందర్ లతో పాటు సైన్స్ ఉపాద్యాయులు రాజు , నజీయ సుల్తానా , హన్మంతు రావు , శంకర్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అంటే ఎందుకు అంత వివక్ష

**● రామ చంద్ర - పార్వతి రమేష్ నాయక్ డోర్నకల్ బీఎస్పీ ఇన్చార్జి**

**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 21:** మహిళా ఆశీర్వాద సభ కు ఎందుకు మహిళలు రాలేదు – పార్వతి రమేష్ నాయక్ డోర్నకల్ బీఎస్పీ ఇన్చార్జి అన్నారు తొలి అక్షరముతో వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా కేంద్రం లో మంగళవారం నిర్వహించిన మహిళా ఆశీర్వాద సభకు డోర్నకల్ నియోజక వర్గ ఎంఎల్ఏ రామ చంద్ర నాయక్ మంది మార్బలం తో దంతాల పల్లి లో బస్ స్టాండ్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ తీసి వెళ్ళడం జరిగింది అది నీ అందరికీ తెలిసిందేకానీ మహిళా ఆశీర్వాద సభ అని తీసిన ఆ ర్యాలీ లో ఒక్క మహిళా లేకపోవడం శోచనీయం, ఎందుకు మీకు మహిళలు అంటే చులకన మీ పార్టీలో మహిళలకు స్థానం లేదా అని చురకలు అంటించారు, అలాగే మహిళల లకూ నీరు ఇచ్చిన హామీలు ఎంత వరకు వచ్చాయి అని గుర్తు చేశారు, మీరు ఇచ్చిన హామీలు నీటి లో బుడగలు అవ్వడం వలన మహిళా ఆశీర్వాద సభకు మా మహిళలు రాలేదు అని మీరు గమనించాలి అని మాటల తూటాలు పేల్చారుమన జాతి సాటి మహిళలను లాగచర్ల లో కరెంట్ ఆపి నాన బాధలు పెడితే దానిని సమర్ధించిన మీరు మహిళల కు ఎలాంటి స్థానం ఇస్తారో మేము అర్థం చేసుకోగలము అని ఎద్దేవా చేసారు, లగ చర్ల విషయం పై దాని పూర్వాపరాలు తీసుకోడానికి బయలు దేరిన జాతీయ ఏస్టి కమిషన్ సభ్యులను మీరు ఎందుకు మీ బృందం తో కలిశారు అని ప్రజలు ఆడుతున్న విషయం మీరు మరిచి పోకూడదు అని చెప్పడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం లో ఉండి మీరు అలా కలవడం చాలా ప్రశ్నలకు దారి తీస్తుంది అని చెప్పారు.మీరు ఎన్నికల సమయం లో మాటల గారడి తో ఆరు గ్యారెంటీ లు అని చెప్పి ఎన్ని అమలు చేసారు అని అడగం జరిగింది. ఎంఎల్ఏ అయిన తరువాత తానం చర్ల నుండి కోటీయా తండా, వాల్య తండా, అజ్మీరా తండా మరియు ఇతర తండా లకు వెళ్ళే బ్రిడ్జి పనులు ఎంత వరకు వచ్చాయి అని అడిగారు.రాష్ట్రం లో ఎస్టి కమిషన్ ఇంకా ఎప్పుడు ఏర్పాటు చేస్తారు అని గుర్తు చేసారు. ఒక సంవత్సర కాలం గడుస్తున్న కూడా ఇంకా ఎస్టీ కమిషన్ ఏర్పాటు పై ఎందుకు మీరు మాట్లాడలేదు అని గుర్తు చేశారు అలాగే మా ప్రభుత్వం లంబాడీ పండగలకు ప్రత్యేక స్థానం కల్పిస్తుంది అని చెప్పిన మీరు 2025 క్యాలెండర్ లో సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి నీ, మన జాతి అమ్మాయిలు ఎంతో నిష్ఠతో చేసే తీజ్ మరియు మన జాతి రైతులు మహిళలు ఆడ పడుచులు చేసే సీత్ల పండగలను సెలవుల జాబితాలో చేర్పిస్తున్నారా లేదా అని గుర్తు చేశారు.




# ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవంలో భాగంగా ముదిరాజ్ జెండా ఆవిష్కరణ

**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, కులస్తులు అందరూ కలిసి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చిన్నకోర్పోల్ గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ప్రపంచ మత్స్యకర్ల దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ అందించేటువంటి పౌష్టికాహారంలో భాగంగా చేపలే ప్రథమ విటమిన్ ఫుడ్ గా తీసుకోవడం జరుగుతుంది. కావున దేశంలో ఉండేటటువంటి ప్రజలందరూ కూడా మత్స్య సంపదను పెంపొందించే విధంగా కాలుష్యాన్ని నివారిస్తూ ప్రతి గ్రామ చెరువులలో ఖచ్చితంగా చాపల పెంపకాన్ని కొనసాగించే విధంగా ప్రభుత్వాన్నికోరనైనది. గ్రామంలోని చెరువులలో ఎలాంటి కాలుష్యాన్ని కలిగి చేయకుండా మత్స్య సంపదను పెంపొందించే విధంగా చేయాలని ముదిరాజ్ సంఘ సభ్యులు, ముదిరాజ్ సంఘం కులస్తులు కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న కొర్పోల్ గ్రామ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్దలందరూ పాల్గొనడం జరిగింది.



# 5 క్వింటాల రేషన్ బియ్యం పట్టి వేత ,వెహికిల్ సీజ్: ఎస్సై చిర్ర రమేష్ బాబు..



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్21:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ను పట్టుకున్న సంఘటన నెల్లికుదురు మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది.ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం ఇనుగుర్తి మండలమునకు చెందిన కుంచార రాజు,తమ్మడపల్లి పవన్,రమేష్ ల కలిసి టాటాఎసి వాహనంలో 4 క్వింటాల్ రేషన్ బియ్యం ను తరలించుటకు సిద్ధంగా ఉండగా నమ్మదగిన సమాచారం మేరకు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ముగ్గురిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. నిషేధిత బెల్లం గంజాయి గుట్టుక, గుడుంబా, మత్తు పదార్థాలు అమ్మిన రవాణా చేసిన, అలాగే రేషన్ బియ్యం అక్రమంగా తరలించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రమేష్ బాబు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కుట్టు మిషను శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**తొలిఅక్షరం/నర్సంపేటనవంబర్21:** నర్సంపేట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార సాధికారత సంస్థ వారీ అధ్వర్యంలో నర్సంపేట మండలం మధన్నపేట గ్రామానికి చెందిన 35 మంది మహిళలు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి క్యాంప్,కార్యా లయం లో శిక్షణ సర్టిఫికెట్లు అందించారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ...మహిళల అభివృద్ధి ధ్యేయంగా మా ప్రభుత్వం పని చేస్తుందని మహిళల యొక్క అభివృద్ధికి ఎల్లప్పుడు తోడ్పాటును అందిస్తామని తెలియజేశారు అదేవిధంగా మహిళలు స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

# నర్సంపేట నూతన ఆర్డీవో సూరిపల్లి పీఏసీఎస్ పర్యవేక్షణ



**తొలిఅక్షరం/ నెక్కొండ, నవంబర్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి పి ఎ సి ఎస్ కేంద్రాన్ని పర్యవేక్షించిన నూతన నర్సంపేట ఆర్డిఓ ఉషారాణి పి, ఎ, సి,ఎస్, సెంటర్లో నిల్వ ఉన్నటువంటి వడ్లు, వాటి మెచ్యూర్ గురించి పి,ఎ,సి,ఎస్ సీఈవో వీరస్వామి ని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎట్టి పరిస్థితులలో రైతులకు నష్టం జరిగే విధంగా ఉండకుండా మెచ్యూర్ విషయంలో చూసి వచ్చిన ప్రతి వడ్లను తప్పకుండా కొనుగోలు చేయాల్సిందిగా సూరిపల్లి పి, ఎ, సి, ఎస్ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి ని ఆదేశించడం జరిగింది. రైతులకు ఈ కేంద్రాలో ఎలాంటి పరిస్థితిలోనూ ఇబ్బంది కలగకుండా చూడాలని తెలియజేయడం జరిగింది. నెక్కొండ మండల ఎమ్మార్వో రాజ్ కుమార్,ఆర్ ఐ,హంస, నరేందర్ లు పాల్గొనడం జరిగింది.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**• కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**



**తొలి అక్షరం/గణపురం,21:** రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని బస్వరాజుపల్లి, పరశురామ్ పల్లి, నగరంపల్లి, అప్పయ్యపల్లి, సీతారాంపూర్, బంగ్లాపల్లి,కొండాపూర్ గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, మాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో కొనుగోలు చేస్తామని, రైతులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ2320,సాధారణ రకానికి రూ2300 అందించనున్నట్లు అంతేకాకుండా,క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ500 బోనస్ కూడా ఇస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, చోటేమియా, పిఏసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల బాధితులకు తరఫున ప్రకటన విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్ 21:** నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్,లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న సభకు అనుమతి నిరాకరించడం ముఖ్యమంత్రి నియంత పాలనకు నిదర్శన అని అన్నల కోసం, అల్లుళ్ళ కోసం పేద గిరిజన,దళిత రైతుల భూములను తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గిరిజన రైతులను నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత %ఢ% నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డితెలియజేశారు అదేవిదంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించి పోలీస్ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులు అన్నలకు,అల్లుల్ల కోసం పేద,గిరిజన,దళిత బలహీన వర్గాల రైతులభూములను, గుంజుకుంటున్నాడు. అని హెద్దేవా చేసారు అలాగే మానుకోట ఉద్యమ స్ఫూర్తిని ప్రజలు ఇంకా మరువ లేదు అని.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ జరిగితే తమ బండారం బయట పడుతుందని భయపడిన కాంగ్రెస్ ప్రభుత్వం144 సెక్షన్ విధించిని,పోలీస్.లతో సభను అడ్డుకున్నారు కాని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంత ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తారుఅని.కొంతమంది పోలీసులు కాంగ్రెస్ పార్టీ జేబులో కార్యకర్తలుగా మారారుఅని తెలియజేయడంతో పాటు శాంతి యుతంగాబి,ఆర్,ఎస్ పార్టి మహ ధర్నా కార్యక్రమాన్ని గిరిజన రైతుల అండగా నిర్వహిస్తామని చెప్పిన పోలీస్ లు, ప్రభుత్వము,రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తుంది అని పక్ష పాతంగా విధులు నిరహిస్తున్నారు.అని తెలిపారు.అంతే కాకుండ ఇప్పటి కైన ప్రభుత్వము,పోలీస్ లు తమ తీరును మార్చుకోవాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి గిరిజనులను ఉపయోగించుకుని వారి పై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ దొంగ బుద్ధికి నిదర్శనం అని గిరిజనులకు రైతు భరోసా ఇవ్వలేదు,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలుకల్పించలేదు, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్ష చూపుతుందిఅని ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## చెకుముఖి సైన్సు సంబురాల్లో మహర్షి విద్యార్థుల ప్రతిభ

**• గెలుపొందిన విద్యార్థులను అభినందించిన మహర్షి పాఠశాల కరెస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి**



**తొలి అక్షరం/మహబూబాబాద్, నవంబర్ 21:** నేడు మహబూబాబాద్ లోని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల నిర్వహించిన చెకు ముఖి సైన్సు సంబురాలు - 2024 టాలెంట్ టెస్ట్ లో స్థానిక మహర్షి పాఠశాల విద్యార్థులు టి. అన్విత 10వ తరగతి , బి. సాయి చరణ్ తేజ 9వ తరగతి, ఎస్.కె. యూనిస్ 8వ తరగతి మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక కమిటీ గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రం తో పాటు, సమాజంలో మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించే పుస్తకాన్ని అంద జేశారు. ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందిన విద్యార్థులను, మహర్షి పాఠశాల కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి , ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు 29 నవంబర్ 2024 న జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులు ఈ యొక్క అవకాశం వినియోగించుకోవాలని అన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన ల్యాండ్ అండ్ సర్వేయర్ శాఖ.. డ్రాఫ్ట్ మెన్ జ్యోతి శర్మ బాయ్



**తొలి అక్షరం/మహబూబాబాద్, నవంబర్21:** మహబూబాబాద్ సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ల్యాండ్ అండ్ సర్వేయర్ డిపార్ట్మెంట్ సీనియర్ ఇంచార్జ్ డ్రాఫ్ట్ మెన్ జ్యోతి శర్మ బాయ్ 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ పన్నిన వలలో చిక్కింది.ఏసీబీ అధికారుల వివరాలను అనుసరించి.. వరంగల్ కు చెందిన ఒక ఫిర్యాదుదారుడు మహబూబాబాద్ శివారు గుమ్మడూరు ప్రాంతములో మూడు ఎకరాల ల్యాండ్ ను కొన్నారు. ఆ ల్యాండ్ పై ఏమైనా లిటికేషన్స్ ఉన్నాయా అనే కోణంలో T1 కొరకు కలెక్టర్ కాంప్లెక్స్ మహబూబాబాద్ లో ఉన్నటువంటి ఇన్స్పెక్టర్ సర్వేయర్ ల్యాండ్ ఆఫీసులో అప్లై చేశారు. డిపార్ట్మెంట్ లోని డ్రాఫ్ట్ మెన్ సీనియర్ ఇంచార్జ్ జ్యోతి శర్మ బాయ్ ఫిర్యాదు దారుడి వద్ద 20వేల రూపాయలను లంచంగా అడిగింది.. లంచం ఇచ్చి పని చేసుకోవడం ఇష్టంలేని ఫిర్యాదుదారుడు ఏసీబీ ని ఆశ్రయించారు. ఒక సిస్టమేటిక్ ప్రాసెస్ లో ఏసీబీ అధికారులు వలపన్నగా ఆమెను పట్టుబడింది అన్నారుఏసీబీ అధికారులు:- ఎవరైనా లంచం అడుగుతే టోల్ ఫ్రీ నెంబర్ 1064 నంబర్ కు ఫోన్ చేసి అవినీతికి ఆడ్డుకట్ట వేసి ఏసీబీ అధికారులకు సహకరించాలి అని కోరారు.

# ఏరియా హాస్పిటల్‌లో నూతనంగా 5 డయాలసిస్ మిషన్స్ ప్రారంభించిన ఎంపీ రఘువీర్,ఎమ్మెల్యే బిఎల్ఆర్

**• మిర్యాలగూడకి మెడికల్ కళాశాల మంజూరు చేయాలి..**

**• త్వరలోనే ఏరియా ఆసుపత్రిలో దాతల సహకారంతో 15లక్షలతో మౌలిక వసతుల ఏర్పాటు: ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్**





**తొలి అక్షరం/మిర్యాలగూడ, నవంబర్ 21:** మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రస్తుతం ఉన్న 5 డయాలసిస్ మిషన్స్ సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో నూతనంగా 5 డయాలసిస్ మిషన్స్ ని ఏర్పాటు చేసి ప్రారంభించారు నల్గొండ ఎంపీ రఘువీర్, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఈ సందర్భంగా మిర్యాలగూడ MLA -BLR మాట్లాడుతూ ప్రతీ పేద మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రినీ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్దాలని సంకల్పించాం అని అన్నారు.హెల్త్ మినిస్టర్ దామోదర రాజ నర్సింహ కోరిన వెంటనే స్పందించి డయాలసిస్ మిషన్స్‌కి నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అతి త్వరలోనే పలువురు దాతల సహకారంతో హాస్పటల్‌లో కావాల్సిన మౌలిక వసతులు అన్నీ ఏర్పాటు చేస్తున్నాము అని అన్నారు.అదే విధంగా జిల్లా ఆసుపత్రికి ధీటుగా మిర్యాలగూడ ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు ఎంపీ కూడా తమ నిధుల నుంచి సహకారం అందించాలని కోరారు.అలాగే ముఖ్యమంత్రి తో మాట్లాడి మిర్యాలగూడలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు.అనంతరం లిఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలు పూర్తవగానే స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి హాస్పిటల్ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని అన్నారు.అలానే మిర్యాలగూడ లో ఇండస్ట్రీస్ అధికంగా ఉన్నందున ఇక్కడ ESI హాస్పిటల్ నీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. హాస్పిటల్స్ సూపర్డెంట్ శ్రీనివాస్ సమరత్, సాప్ మెడికల్ ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ ఖాదర్, జనరల్ మేనేజర్ శివ, క్లస్టర్ మేనేజర్ మహమ్మద్ అఖిల్ పాషా, సెంటర్ ఇంచార్జ్ రాంబాబు, ఎగ్జిక్యూటివ్ సైదమ్మ, స్టాప్ అలేఖ్య, పాండు, శిరీష, శోభన్, మణికంఠ, మధు, మంజు, పాల్గొన్నారు

## గ్రామస్తుల యాదిలో డోలు "రాములు"అలియాస్ (మడిపెద్దిరాములు)

**• నేడు రాములు దశ దినకర్మ.. • మంచికి మారు పేరు రాములు..**



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 21:** శుభాకార్యమైన,అపకార్యమైన,రాములు డోలు వాయించంది.అక్కడ కార్యం కాదనడంలో సందేహం లేదు.ఆయనే డోలు రాములు అలియాస్ మడిపెద్ది రాములు.నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన మడిపెద్ది రాములు వాయిద్యకళాకారుని గా నాలుగు దశాబ్ద కాలంగా గ్రామంలో గుర్తింపు ఉండేది.చిన్న పెద్ద అందరూ రాములు తాత,డోలు రాములు అని ఆప్యాయంగా ప్రేమతో పలకరించే వారు.ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతు మరణించగా,రాములు జ్ఞాపకలు నెమరు వేసుకుంటూ గ్రామస్తులు ,అభిమానులు విషాద ఛాయలలో మునిగి పోయారు.నేడు దశదిన కర్మ రోజు గ్రామ కారోబారు రామగిరి ఉప్పలయ్య తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ,ఒకింతగా బాధగా ప్రేమ అనురాగంను గుర్తూచేస్తున్న సన్నివేశం.రాములు ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ గ్రామస్తులు,అభిమానులు కోరుకుంటున్నారు.

# స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సివి రామన్ 54వ వర్ధంతి

**తొలి అక్షరం/కాప్రా, నవంబర్ 21:** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 21 11 2024 ఉదయం 11 గంటలకు కమలానచగర్ ఆఫీసులో ప్రఖ్యాత శాస్త్రవేత్త దేశానికి శాస్త్ర విజ్ఞానంలో మొదటి నోబుల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ 54వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్ష వహించారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు జి శివరామకృష్ణ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సి వి రామన్ గారు భారతదేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని చెప్పారు. ముఖ్యంగా సూర్యకిరణాలపై అనేక పరిశోధనలు చేసి, సూర్య కిరణాలు నీటిలో గాని, ఏదైనా పరావర్తన చెందే ప్రదేశాలలో వివిధ రంగుల్లో విడవడం, దానిపై అనేక పరిశోధనలు చేసి ఒక గొప్ప సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించారని చెప్పారు. ఆయన చేసిన పరిశోధనల ఫలితంగా వచ్చిన సిద్ధాంతాన్ని రామన్ ఎఫెక్ట్ అని విజ్ఞానం శాస్త్రఆయనను గుర్తించిందని చెప్పారు. అంతేకాకుండా మొట్టమొదటి భారతీయ శాస్త్రవేత్తగా నోబుల్ బహుమతి గ్రహీతగా నిలిచారన్నారు. వారు చేసిన కృషి భారతదేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు ఇచ్చిందని అన్నారు. అధ్యక్షత వహించిన గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ సివి రామన్ గారు ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలిచారని, తనకు మతం కన్నా, సైన్సు ప్రామాణికమని అన్నారని చెప్పారు. శాస్త్రవిజ్ఞానంతో దేశం పురోగమిస్తుందని బోధించారని చెప్పారు. అందుకే మతమౌడ్యాలకు పోకుండా, మూఢనమ్మకాలు దరిచేరనీయకుండా విజ్ఞానవంతులుగా జీవించాలని చెప్పారు. సభికులందరూ సి వి రామన్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. శివరామకృష్ణ,ఉన్ని కృష్ణన్, శ్రీనివాస్, శ్రీనివాసరావు, శ్రీనివాసులు, శోభ, గౌసియా, బాలు, చంద్రశేఖర్, బసవ పున్నయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్21:** నెల్లికుదురుమండలలోని ,బ్రాహ్మణకొత్త పల్లి గ్రామలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం నిర్వహించారు. గురువారం ముదిరాజ్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల యాకయ్య ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం పిట్టల యాకయ్య మాట్లాడుతు మన ముదిరాజ్ కులస్తులు ఐక్యత తో కలిసి గట్టుగా రాజకీయంగా, ఆర్థికంగా ముందు కు పోవాలి పిలుపు ని చ్చారు.అలాగే ముదిరాజ్ కుంటుంబ సభ్యులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యక్షులు.పిడుగు మురళి, డైరెక్టర్స్ పిడుగు. యాకన్నా, పిడుగు ఉప్పలయ్య, పిట్టల.మురళి వెంకటసో ము లు, యలమంచ,సోమయ్య,తెప్ప.శ్రీకాంత్,వీరన్న పాలుగోన్నారు.

## ఘనంగా ముదిరాజ్ మహా సభ ఆవిర్భావ దినోత్సవం



**తొలి అక్షరం/నరసింహుల పేట, నవంబర్ 21:** ముదిరాజ్ మహా సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ సంఘంమండల అద్యక్షులు మంద వెంకన్న ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా ముదిరాజులకు అందవలసిన ఫలాలు మరియు హక్కులను సభ్యత్వాలను సమన్వయంతో పాటు పడతానని అన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు సుంకరి కృష్ణ. శంకర్‌మంద రామ్ నరసయ్య. మంద సత్యం.రావుల ముత్తయ్య .మంద సాయిలు. చెన్నబోయిన వెంకన్న రావుల వెంకన్న.గడ్డం.వెంకన్న సుంకరి సైదులు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్ సాదాబోయిన రాజు



**తొలిఅక్షరం/చెన్నారావుపేట, నవంబర్ 21:** మండల కేంద్రంలొని లింగగిరి గ్రామంలో ప్రపంచమత్స్య కార్మికుల దినోత్సవ మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. జెండా ఆవిష్కరించడంజరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు హంసవిజయ రామ రాజు,కుల పెద్ద మనుషులు తాడెం రామచంద్రు,సాదాబోయిన అశోక్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కుక్కల సతీష్,ప్రధాన కార్యదర్శి తాడెం ప్రభాకర్,సహాయ కార్యదర్శి కర్కాల రాములు,కోశాధికారి కుక్కల కుమార్,డైరెక్టర్లు మధుబాబు,నర్సయ్య, కేశవులు, వెంకన్న, పలువురు కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బేతి విశ్వబంధు భాస్కర్,చెన్నూరి రవి

**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్ 21:** నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో)జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ నర్సంపేట పట్టణానికి చెందిన బేతి విశ్వబంధు (భాస్కర్) ను వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ గా మరియు చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన చెన్నూరి రవి ని వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ గా నియ మిస్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ ప్రకటనలో తెలియజేశారు.



బేతి విశ్వబంధు (భాస్కర్)



చెన్నూరి రవి